మధిరలో వ్యాపారవర్గాలతో సమావేశమైన డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క

మధిర ,వుదయం:
మధిర పట్టణంలో శుక్రవారం నాడు వ్యాపారస్తులతో సమావేశమైన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు. వ్యాపారస్తులు తమ వ్యాపారాల్లో ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి అడిగి తెలుసుకున్నారు.తమ వ్యాపారాలను ఎలా అభివృద్ధి చేసుకోవాలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సూచనలు అందించారు. ముదిగొండ ప్రాంతంలో చైనా చిల్లీ ఫ్యాక్టరీ అభివృద్ధి తమకు దిశానిర్దేశకంగా ఉంటుందని వ్యాపారస్తులు పేర్కొన్నారు. వ్యాపారస్తులు కొంతమంది మాట్లాడుతూ మధిరలో వ్యాపారాలు నష్టంలో నడుస్తున్నాయని అద్దెలు కూడా కట్టలేకపోతున్నామని వాపోయారు.మధిరలో ప్రభుత్వం తరపున షాపింగ్ కాంప్లెక్స్ కట్టించగలరని వ్యాపార వర్గాలు కోరారు.ఈ ప్రాంతాన్ని పారిశ్రామిక వాడగా తీర్చిదిద్దేందుకు తన వంతు పూర్తి కృషి చేస్తానని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు హామీ ఇచ్చారు.

శ్రీ లక్ష్మి తిరుపతమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

మధిర ,వుదయం:
పెనుగంచిప్రోలు శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి ఆలయంను సందర్శించి అమ్మవారికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు.ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు,టెంపుల్ ఈఓ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి సంప్రదాయబద్ధంగా ఘన స్వాగతం పలికారు.అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి కొనసాగుతుందని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు.

వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవ్యాలయంలో అన్న ప్రసాద వితరణ

మధిర, వుదయం :
మధిర శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవ్యాలయంలో ప్రతి శుక్రవారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవ్యాలయంలో అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేయడం జరిగినది.అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న దాతలు మాట్లాడుతూ అన్నిదానాలలో కెల్లా అన్నదానం మిన్న అని,అన్నం పరబ్రహ్మ స్వరూపమని ప్రతి ఒక్కరూ పుట్టినరోజు,పెళ్లిరోజుల సందర్భంగా పేదలకు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని,అన్నదాతలను ప్రోత్సహించాలని కోరారు.శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవ్యాలయంలో ప్రతి శుక్రవారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం పట్ల దేవాలయ కమిటీని అభినందించారు.ఈ కార్యక్రమంలో పల్లపోతు ప్రసాదరావు,కుంచం కృష్ణారావు,కపిలవాయి జగన్మోహన్ రావు,దాచేపల్లి ముత్యాలు, దాచేపల్లి రాము,మహంకాళి వెంకట శ్రీనివాసరావు,కాజా చక్రధర రావు, నేరెళ్ల శ్రీనివాసరావు,చల్లా సుధాకర్,భవిరిశెట్టిసాంబ శివరావు,వేముల నవీన్ కుమార్, కొల్లాశ్రీనివాస రావు, కేతెప ల్లి సురేష్,సముద్రాల పాపారావు,దోకుపర్తి జగన్మోహిని,చలువాది కృష్ణమూర్తి,పల్లపోతు లీలావతి, పల్లపోతుగోపాలకృష్ణ మూర్తి,జంగాలమురళి,జల్లారాధాకృష్ణ మూర్తి,తదితరులుపాల్గొన్నారు.

ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యతపై అవగాహన సదస్సు

రామకృష్ణాపూర్ ,వుదయం:
రామకృష్ణాపూర్ పోలీస్ ల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు భద్రతా సెల్ పిలుపు మేరకు "అరైవ్ అలైవ్ – 2026" రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాన్ని మొత్తం 10 రోజుల పాటు నిర్వహించనున్నట్లు పట్టణ ఎస్ఐ భూమేష్ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మామిడిగట్టు,ఆదిలేపేట్ పొన్నారం గ్రామాలలో గ్రామస్థాయిలో రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.
ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.రామకృష్ణాపూర్ ఏరియా హాస్పిటల్ సిబ్బందితో పాటు క్యాతన్‌పల్లి మున్సిపాలిటీ సిబ్బందికి రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ భూమేష్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నివారించడంలో ప్రజా పాత్ర ఎంతో కీలకమని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించి తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కాపాడాలని సూచించారు. అరైవ్ అలైవ్ – 2026 కార్యక్రమం ద్వారా రోడ్డు ప్రమాదాల సంఖ్యను తగ్గించి, ప్రజలను సురక్షితంగా గమ్యస్థానాలకు చేరేలా చేయడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని ఎస్ఐ తెలిపారు.

మేడారానికి పోటెత్తిన భక్తులు

మేడారం, వుదయం ప్రతినిధి : మేడారం మహాజాతరమరో 12 రోజులు ఉండగానే శుక్రవారం మినీ మేడారం జాతరను తలపించే విధంగా భక్తులు మేడారం వైపు తరలివచ్చారు. గురువారం సాయంకాలమే వేలాదిమంది భక్తులు మేడారం చేరుకోగా శుక్రవారం తెల్లవారుజామున నాలుగు గంటల నుండే తండోపతండాలుగా భక్తులు వివిధ రకాల వాహనాల పై ఆర్టీసీ బస్సుల ద్వారా మేడారం చేరుకున్నారు. జిల్లా కేంద్రానికి సమీపంలోని ఘట్టమ్మ దేవాలయం వద్ద భక్త జనం ట్రాఫిక్ జాం ఏర్పడింది. మేడారం చేరుకున్న భక్త జనం జంపన్న వాగులో పుణ్య స్థానాల ఆచరించి అమ్మవార్ల దర్శనం కోసం బారులు తీరారు. చిన్నా, పెద్దా, ముసలి, ముతకా అన్న తేడా లేకుండా భక్తులు దర్శనాల కోసం పోటీ పడ్డారు. ఈ క్రమంలో భక్తులను కట్టడి చేయడానికి పోలీసులు నానా యాతన పడ్డారు. కాగా అమ్మవారి గద్దెల ప్రాంతంలో జరుగుతున్న పునరుద్ధరణ పనులకు భక్తుల తాకిడి పెరిగిపోవడంతో ఆటంకం కలిగింది. లక్షలాది మంది భక్తులు ఒకేసారి రావడంతో పనులను నిలిపివేశారు. రానున్న రోజుల్లో భక్తుల తాకిడి పెరిగే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు..

జీపీ కార్మికుల కృతజ్ఞతలు

జయశంకర్ , వుదయం జిల్లా ప్రతినిధి : జీపీ కార్మికుల సేవలను గుర్తించిన మహాదేవపూర్ సర్పంచ్ హసీనా బానో అక్బర్ ఖాన్ తోపాటు గ్రామపంచాయతీ పాలకవర్గానికి మహాదేవపూర్ మండల పారిశుధ్య కార్మికుల అధ్యక్షుడు ఠాకూర్ కేసర్ సింగ్ శుక్రవారం కార్మికుల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు మహాదేవపూర్ మండలకేంద్రంలో ఎండనక వాననక పండుగ సెలవులు లేకుండా గ్రామ ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా భావిస్తూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్న పారిశుధ్య కార్మికులకు సర్పంచ్ హసీనా బానో అక్బర్ ఖాన్ బోగీ రోజు హాఫ్ డే, సంక్రాంతి రోజు పూర్తి రోజు సెలవు ప్రకటించారు.దీంతో గ్రామ పారిశుధ్య కార్మికుల్లో ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మహాదేవపూర్ మండల పారిశుధ్య కార్మికుల అధ్యక్షుడు ఠాకూర్ కేసర్ సింగ్ మాట్లాడుతూ అందరితో పాటు తాము సంతోషంగా పండుగ జరుపుకోవాలనే ఉద్దేశంతో సర్పంచ్ హసీనా బానో అక్బర్ ఖాన్ మొట్టమొదటి సారిగా సెలవు ప్రకటించడంపై కార్మికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన కార్మికుల ఇబ్బందులను గుర్తించి మానవతా దృక్పథంతో సెలవు ప్రకటించడంపై కార్మికులు ఆనందం చేస్తున్నారని పని టెన్షన్ లేకుండా పండుగను ప్రశాంతంగా సంతోషంగా జరుపుకున్నామన్నారు కార్మికుల పక్షాన సర్పంచ్ హసీనా భానో అక్బర్ ఖాన్ తోపాటు గ్రామపంచాయతీ పాలకవర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో ఉజేర్ ఖాన్, రమేష్, సంతు, ఖుతుబ్, అంజి, మదినయ్య, అంకులు, ప్రమీల, తోపాటు కార్మికులు ఉన్నారు.

కేడర్‌కు ధైర్యం.. గెలుపే లక్ష్యం

మున్సిపల్ ఎన్నికలపై మాజీ మంత్రి కొప్పుల గురి
పార్టీ వీడిన వారితో నష్టమేమీ లేదు కొప్పుల. ఈశ్వర్

ధర్మపురి,వుదయం:
రానున్న మున్సిపల్ ఎన్నికల నగారా మోగకముందే ధర్మపురిలో రాజకీయ సందడి మొదలైంది. మున్సిపాలిటీ పీఠాన్నికైవసం చేసుకోవడమే లక్ష్యంగా బిఆర్ఎస్ పార్టీ వ్యూహ ప్రతివ్యూహాలకు పదును పెడుతోంది. శుక్రవారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అధ్యక్షతన ధర్మపురిలో మున్సిపాలిటీ ఎన్నికల సన్నాహక సమావేశం అత్యంత ఉత్సాహంగా జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే, జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు విద్యాసాగర్ రావు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు హాజరై శ్రేణుల్లో ఉత్సాహం నింపారు.ఈ సంద ర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ కార్యకర్త లకు భరోసా కల్పించారు.పార్టీ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు, ఆపదలో ఉన్నప్పుడు వెన్నంటి నిలిచిన ప్రతి కార్యకర్తను, నాయకుడిని పార్టీ తప్పకుండా ఆదుకుంటుంది అని స్పష్టం చేశారు.స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీ మారిన వారి గురించి ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అలాంటి వారి వల్ల పార్టీకి వచ్చే నష్టం ఏమీ లేదని కొట్టిపారేశారు.బిఆర్ఎస్ అంటేనే ఒక ఉద్యమ పార్టీ.అనేక ఒడిదుడుకులను తట్టుకుని నిలబడిన చరిత్ర మనది. అధికారం ఉన్నా లేకపోయినా ప్రజల పక్షాన పోరాడటమే మన నైజం అని కొప్పుల గుర్తు చేశారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ విజయకేతనం ఎగురవేయడానికి పక్కా వ్యూహంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై నిత్యం పోరాడుతూ, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టా లని దిశానిర్దేశం చేశారు.అనంత రం విద్యాసాగర్ రావు, నారదాసు లక్ష్మణ్ రావు మాట్లాడుతూ.. వార్డుల వారీగా కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని, పార్టీ బలాన్ని క్షేత్రస్థాయిలో మరింత పెంచాలని సూచించారు. ప్రజల సమస్యలను చర్చిస్తూ, వారి మద్దతు కూడగట్టడమే గెలుపు మార్గమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ సంగి. సత్తెమ్మ,మండల కన్వీనర్ అయ్యోరి.రాజేష్,పట్టణ కన్వీనర్ బండారి.రంజిత్,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రీడల్లో రాణించడం అభినందనీయం

జయశంకర్ భూపాలపల్లి, వుదయం జిల్లా ప్రతినిధి : గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించడం అభినందనీయమని మహాదేవపూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అక్బర్ ఖాన్, మహాదేవపూర్ బ్లాక్ కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షుడు అస్రార్ ఖురేషి అన్నారు శుక్రవారం మహాదేవపూర్ మండలకేంద్రంలోని జడ్పిహెచ్ఎస్ బాలికల పాఠశాలలో 8వ తరగతి విద్యా అభ్యసిస్తున్న ఎండీ. అర్షియా ఇటీవల పెద్దపల్లి లో జరిగిన జిల్లా స్థాయి కో,కో, పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఈనెల 18వతేదిన మహబూబ్ నగర్ లో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎన్నికైనందున మహాదేవపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్బర్ ఖాన్, మైనార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అస్రార్ ఖురేషి, విద్యార్థినికి డ్రెస్ కోడ్ షూస్, తోపాటు ఆర్థిక సాయం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన, సాంకేతికపరమైన విద్యనందించడంతో పాటు క్రీడారంగంలో కూడా విద్యార్థులను జాతీయ, అంతర్జాతీయస్థాయిలో రాణించేలా తయారు చేయడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు కృషి చేయడంపై అభినందించారు ఇటీవల కాలంలో మహాదేవపూర్ ప్రభుత్వ పాఠశాల నుండి పలువురు విద్యార్థిని విద్యార్థులు రాష్ట్రస్థాయిలో క్రీడా పోటీలకు ఎంపిక కావడానికి కృషిచేసిన వ్యాయామ ఉపాధ్యాయురాలు గురుసింగ పూర్ణిమను అభినందించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు పోటు వంశీ కృష్ణ రెడ్డి,ఉన్నారు.

టిపియుఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్నికైన రాజశేఖర్

జగిత్యాల జనవరి 16 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ రాష్ట్ర అధ్యక్షులు వోడ్నాల రాజశేఖర్ ఈ సందర్భంగా దావ వసంత సురేష్ ను రాజశేఖర్ ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం జగిత్యాల జిల్లా మున్నూరు కాపు విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో టిపియూఎస్ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన వాడ్నాల రాజశేఖర్ ని మున్నూరు కాపు విద్యావేత్తలతో కలిసి సన్మానించిన జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు సాసాల మల్లికార్జున్ జిల్లా అధ్యక్షులు తీగల శ్రీనివాస్ పట్టణ అధ్యక్షులు కొత్త నరేష్ పట్టణ ప్రధాన కార్యదర్శి తులసి లైసెట్టి వెంకన్న గోపాల్ కూలగాని మహేష్ అరిగల మహిపాల్ నీలం సంపత్ తీగల సూర్యప్రసాద్ కాశెట్టి రమేష్ తీగల వెంకన్న కాశేట్టి శ్రీనివాస్ చెక్ పెల్లి సత్తన్న చుక్క మల్లికార్జున్ తోట మల్లికార్జున్ కోలగాని మధు ప్రవీణ్ అత్తినేని శ్రీనివాస్ రామిడి రాజేందర్ గాదే అశోక్ జున్ను రాజేందర్ సంతోష్ నాగరాజు శీలం తిరుపతి బక్క శెట్టి తిరుపతి దొనకంటి కిరణ్ సాయి శ్రీనివాస్ తీగల సంకీర్తన్ సాత్విక్ శీలం రాజు మున్నూరు కాపు కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు

తుది పోలింగ్ స్టేషన్ల జాబితా విడుదల

లక్షెట్టిపేట, వుదయం :

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పట్టణంలోని 15 వార్డులకు సంబంధించి పోలింగ్ స్టేషన్ల జాబితాను మున్సిపల్ కమిషనర్ విజయకుమార్ శుక్రవారం మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో సిబ్బందితో కలిసి విడుదల చేశారు. ఈ జాబితాలను కలెక్టరేట్, ఆర్డీవో, తహశీల్దార్, మున్సిపల్ కార్యాలయాల్లోని నోటీసు బోర్డులపై అందుబాటులో ఉంచామని, ఓటర్లు తమ పోలింగ్ కేంద్రాన్ని చూసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ కల్లెడ రాజశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

18న పాలేరుకు సీఎం రేవంత్ రెడ్డి

రూ. 362 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం
చారిత్రక ఘట్టం.. మేడారంలో రాష్ట్ర క్యాబినెట్ భేటీ: మంత్రి పొంగులేటి

ఖమ్మం ,వుదయం:
ఏదులాపురం మున్సిపాలిటీ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాత ఉమ్మడి జిల్లాల పర్యటనలో భాగంగా ఈ నెల 18న ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పాలేరు నియోజకవర్గంలో పర్యటించనున్నట్లు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. శుక్రవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని మద్దులపల్లిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ పర్యటనలో భాగంగా మొత్తం రూ. 362 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారని తెలిపారు– పాలేరు గడ్డపై అభివృద్ధి పండుగ
మద్దులపల్లిలో జేఎన్టీయూ కళాశాలకు శంకుస్థాపన, నర్సింగ్ కళాశాల ప్రారంభోత్సవం చేయడంతో పాటు.. మున్నేరు–పాలేరు లింక్ కెనాల్ నిర్మాణ పనులను సీఎం ప్రారంభిస్తారు. అదేవిధంగా మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ ను ప్రారంభిస్తారు. అలాగే కూసుమంచిలో నిర్మించిన 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, వాకిటి శ్రీహరి తదితరులు పాల్గొంటారని వివరించారు. ఇదే వేదికగా రాబోయే మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల సన్నద్ధతపై ఉమ్మడి జిల్లా ముఖ్య కార్యకర్తలతో సీఎం దిశానిర్దేశం చేయనున్నారని పొంగులేటి తెలిపారు. తొలిసారిగా హైదరాబాద్ వెలుపల క్యాబినెట్ భేటీ..రాష్ట్ర చరిత్రలో నిలిచిపోయేలా ఈ నెల 18న మేడారంలో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం (క్యాబినెట్ మీటింగ్) నిర్వహించనున్నట్లు పొంగులేటి ప్రకటించారు. ఉమ్మడి రాష్ట్రంలోనూ ఎన్నడూ లేని విధంగా హైదరాబాద్ వెలుపల క్యాబినెట్ భేటీ జరగడం ఇదే ప్రథమమని పేర్కొన్నారు. "గత ప్రభుత్వంలా ఎన్నికల వేళ బొమ్మలు చూపడం మా అలవాటు కాదు..నిరంతరం ప్రజల మధ్య ఉంటూ పనిచేసే ప్రభుత్వమిది" అని స్పష్టం చేశారు.కుంభమేళాకు మించి మేడారం ఏర్పాట్లుసమ్మక్క–సారలమ్మ జాతరను కుంభమేళా కంటే అద్భుతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోందని మంత్రి తెలిపారు. మేడారంలో కాకతీయుల నాటి వైభవం ఉట్టిపడేలా నిర్మించిన రాతి కట్టడాలను 19వ తేదీ ఉదయం ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని వెల్లడించారు.
అలాగే గడువు ముగిసిన మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు త్వరలోనే ఎన్నికలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.

మత్తులో మూడంతస్తుల భవనం పైనుంచి అన్నను తోసేసిన తమ్ముడు

స్థానికులు ను ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే ప్రాణాలు కోల్పోయిన అన్న



హైదరాబాద్ ;: మత్తులో ఎంత దారుణానికైనా ఒడిగడతారు. అలాంటి దారుణమైన ఘటనే నగరంలో చోటు చేసుకుంది. మద్యం గ్లాస్ కోసం అన్నను తమ్ముడు చంపిన ఘటన నాచారం పిఎస్ పరిధిలో జరిగింది. అర్ధరాత్రి మద్యం తాగే క్రమంలో గ్లాస్ గురించి అన్నదమ్ముల మధ్య గొడవ జరిగింది. దీంతో మూడంతస్తుల భవనం పైనుంచి అన్నను తమ్ముడు తోసేశాడు. ఇది గమనించిన స్థానికులు అన్నను ఆస్పత్రికి తరలించే ప్రయత్నం చేశారు. కానీ, మార్గమధ్యంలోనే అతడు ప్రాణాలు కోల్పోయాడు. నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేసి విచారణ చేపట్టారు. మద్యం తాగడం ఆరోగ్యానికి హానికరం అని చెబుతున్నా.. చాలా మంది ఆ విషయాన్ని పెడచెవిన పెడుతుంటారు. ముఖ్యంగా కొందరు మద్యం సేవించి ఎలా ప్రవర్తిస్తారో వారికే తెలియదు.

లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలి

జగిత్యాల ,వుదయం :

రాయికల్ మున్సిపల్ ఏర్పడి 6 సంవత్సరాలు గడుస్తున్నా ఆశించిన అభివృద్ధి జరగలేదని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణి శుక్రవారం రాయికల్ పట్టణ స్థానిక వి ఎస్ గార్డెన్స్ లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణి మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ బోగ శ్రావణి మాట్లాడుతూ రాయికల్ మున్సిపల్ ఏర్పడి 6 సంవత్సరాలు గడుస్తున్నా ఆశించిన అభివృద్ధి జరగలేదని ప్రజలకు కనీస అవసరాలైన వీధి దీపాలు తాగు నీరు డ్రైనేజీ వ్యవస్థ అందించడంలో కూడా ప్రస్తుత పాలకులు విఫలమయ్యారు గత ప్రభుత్వ వైఫల్యాల వల్ల మనకు రావలసిన అగ్నిమాపక కేంద్రాన్ని వేరే నియోజకవర్గానికి తరలించినప్పుడు ఇక్కడి నాయకులు ఎందుకు స్పందించ లేదని ప్రశ్నించారు అలాగే పెద్ద చెరువు సుందరీకరణ పనులు నేటికీ పూర్తి కాకపోవడం విచారకరం మాదిగ కుంట దుర్వాసన వల్ల దోమల ఉధృతి పెరిగి ప్రతి ఏటా రాయకల్ ప్రజలు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్న నాయకులు పట్టించుకోవడం లేదు డబల్ బెడ్ రూమ్ ఇల్లు శిథిలావస్థకు చేరుకున్నాయి వాటిని ఇప్పటివరకు పూర్తి చేయలేదు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను మీ రాజకీయ లబ్ధి కోసం ఓటు బ్యాంక్ గా మాత్రమే వాడుకుంటున్నారు పట్టణంలో డిగ్రీ కాలేజీ బిల్డింగ్ ఉన్నప్పటి తగినంత స్టాఫ్ (బోధ సిబ్బంది) లేక విద్యార్థులు తీ ఇబ్బందులు పడుతున్నా వెంటనే విద్యా సౌకర్యాల మెరుగుపరచాలని డిమాం చేశారు రాయికల్ పట్టణం వైకుంఠధామంలో దంపిం యార్డ్ నిర్వహించడం వ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎ ర్కొంటున్నారు పట్టణంలోని వైకుంఠధామాలను సకల సౌ ర్యాలతో అభివృద్ధి చేయాలని కోరారు రాయకల్ పట్ట ప్రజలు చాలా చైతన్య వంతులని వారు అన్ని అంశాలను గ నిస్తున్నారని పేర్కొన్నారు
గతంలో జరిగిన ఎంపీ ఎమ్మెల్యే ఎన్నికల్లో సాధించిన మె రిటీని స్ఫూర్తిగా తీసుకుని ప్రస్తుత మున్సిపల్ ఎన్నికల్లో కూ బిజెపి చైర్మన్ పీఠాన్ని దక్కించుకుంటుందని ఆశాభావ వ్యక్తం చేశారు కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి కేంద్ర ప్రభు పథకాలను ప్రచారం చేసి రాయకల్ మున్సిపాలిటీ పై బిజె జెండా ఎగరవేయాలని కోరారు ఈ కార్యక్రమంలో రాయక పట్టణ అధ్యక్షులు కుర్మా మల్లారెడ్డి జిల్లా కార్యదర్శి భాగ్యల కునారపు భూమేష్ కడార్ల శ్రీనివాస్ మచ్చ నారాయణ వా రామ బన్న సంజీవ్ సమల్ల సతీష్ అల్లె నర్సయ్య బొడు శ్రీకాంత్ పట్టణ పదాధికారులు ముఖ్య నాయకులు కార్ రర్తలు తదితరులు పాల్గొన్నారు